విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:191 | volume: 1, Issue:191 | ఆదివారం 08 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత్ మలేషియా బంధానికి కొత్త బలం



**కౌలాలంపూర్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం మలేషియాకు చేరుకున్నారు. కౌలాలంపూర్ విమానాశ్రయంలో ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలు చేతబూనిన చిన్నారులు ప్రధాని మోదీకి అభివాదం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విమానాశ్రయం నుంచి ఇద్దరు ప్రధానులు ఒకే కారులో కౌలాలంపూర్‌లో నిర్వహించిన కమ్యూనిటీ కార్యక్రమానికి కలిసి వెళ్లారు. భారత్-మలేషియా మధ్య ఇప్పటికే ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత పటిష్టం చేయడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని ప్రధాని మోదీ తెలిపారు. రక్షణ, భద్రత, ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల చారిత్రక సంబంధాలు ఇటీవలి కాలంలో గణనీయమైన పురోగతిని సాధించాయని, ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో విస్తృత చర్చలు జరగనున్నాయని వెల్లడించారు. ఆగస్టు 2024లో భారత్-మలేషియా సంబంధాలు 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి చేరిన తర్వాత ప్రధాని మోదీ మలేషియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని దౌత్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మలేషియాలో సుమారు 30 లక్షల మంది ప్రవాస భారతీయులు నివసిస్తున్నారని, వారు ఇరు దేశాల మధ్య 'సజీవ వారధి'గా నిలుస్తున్నారని ప్రధాని మోదీ ప్రశంసించారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే ప్రవాస భారతీయులు, పారిశ్రామిక-వాణిజ్య ప్రతినిధులతో సమావేశమవుతారు. ఈ పర్యటనకు అనుబంధంగా 10వ ఇండియా-మలేషియా సీఈవో ఫోరమ్ కూడా నిర్వహించనున్నారు.

## ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై రాజకీయ దుమారం



**హైదరాబాద్** : హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగులు, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాల లేమిని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంలా ఈ అగ్నిప్రమాదం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తీవ్రంగా స్పందించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ మొత్తం కాలిపోతున్న సమయంలో ఏయే ఆధారాలు నాశనం చేశారని, దీనికి ఎవరు బాధ్యులని అంటూ ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డిలిని ఉద్దేశించి ప్రశ్నించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలు ఉద్దేశపూర్వకంగా తుడిచివేయడానికి ఇదొక ప్రయత్నమా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే, ఫోరెన్సిక్ ల్యాబ్ భవనంలోని తొలి అంతస్తులో ఉన్న కంప్యూటర్ విభాగంలో తొలుత మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ఈ ఘటనలో ల్యాబ్‌లోని కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదు అగ్నిమాపక వాహనాలతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో కీలక కేసులకు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన పత్రాలు దెబ్బతిన్నాయా? లేదా అనే కోణంలో అధికారులు లోతైన విచారణ చేపట్టారు.

## బస్తర్ పండుమ్ 2026ను ప్రారంభించిన రాష్ట్రపతి



**ఛత్తీస్‌గఢ్ జగదల్పూర్:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్పూర్‌లో బస్తర్ పండుమ్-2026 వేడుకలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బస్తర్ ప్రాంతపు సంప్రదాయాలు, సంస్కృతి ఎప్పటినుంచో ప్రజలను ఆకర్షిస్తున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. బస్తర్ ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూనే, తమ విలువైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణ రెండూ సమాంతరంగా సాగితేనే ప్రాంతం సమగ్రంగా ఎదుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. హింసను విడిచిపెట్టి ప్రధాన ధారలోకి వచ్చిన వారిని రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచుతూ, శాంతియుత మార్గంలో ముందుకు సాగాలని వారికి ఆమె ప్రోత్సాహం అందించారు. బస్తర్ పండుమ్ వేడుకలు గిరిజన సంస్కృతి, కళలు, సంప్రదాయాలను దేశానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ ఉత్సవాల ద్వారా బస్తర్ ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకై పకడ్బందీ ఏర్పాట్లు: వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్:** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలంటూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశించారు. ఈ నెల 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్‌పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల నేపథ్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబంధిత పోలీస్ అధికారులు వివరించారు. ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, అలాగే కౌంటింగ్ రోజున చేపట్టనున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ, అక్రమ మద్యం కట్టడి చేయడంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే తాయిలాల పంపిణీపై కఠిన నిఘా పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బ్యాలెట్ పత్రాల పంపిణీ నుంచి ఎన్నికల రోజు, కౌంటింగ్ వరకు పెద్ద సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించేలా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సీపీ తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, ఏఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రాతో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## భారత అస్త్రక్షిపణులపై ఆర్మేనియా దృష్టి..



**న్యూఢిల్లీ:** తన గగన శక్తిని మరింత బలోపేతం చేసుకునే దిశగా ఆర్మేనియా కీలక అడుగు వేస్తోంది. ఆర్మేనియా వాయుసేనలో ఉన్న సు-ముప్పై యుద్ధ విమానాల్లో భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర బియాండ్ విజువల్ రేంజ్ క్షిపణులను అనుసంధానించే అంశంపై చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. యుద్ధ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. కొత్త యుద్ధ విమానాలను కొనుగోలు చేయకుండానే, ఉన్న సు-ముప్పై విమానాల సామర్థ్యాన్ని పెంచుకోవడం ఈ ఒప్పందం ద్వారా సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు. సు-ముప్పై విమానాల సాంకేతిక నిర్మాణం ఇప్పటికే భారత వాయుసేనలో ఉన్న విమానాలకు సమానంగా ఉండటంతో, క్షిపణుల అనుసంధానం సులభమవుతుందని విశ్లేషిస్తున్నారు. పడమర దేశాలు లేదా రష్యా తయారు చేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో పోలిస్తే అస్త్ర క్షిపణులు ఖర్చు పరంగా అనుకూలంగా ఉండటమే కాకుండా, విశ్వసనీయతలోనూ ముందున్నాయని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పరిణామం భారత రక్షణ సాంకేతికతపై అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా మారింది. ఇప్పటి వరకు యుద్ధ వేదికలు మాత్రమే ఎగుమతి చేసిన దేశంగా ఉన్న భారత్, ఇప్పుడు నేరుగా కీలక యుద్ధ సామర్థ్యాన్ని ఇతర దేశాలకు అందించే స్థాయికి చేరిందని రక్షణ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామం భారత రక్షణ ఎగుమతులకు కొత్త దిశను చూపుతోందని భావిస్తున్నారు.

## ఇండియాకు వ్యతిరేక వైఖరితో టర్కీకి దెబ్బ..



**న్యూఢిల్లీ:** గత కొన్నేళ్లుగా టర్కీ ఇండియాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటం ఇప్పుడు ఆ దేశానికే నష్టంగా మారుతోంది. జమ్మూ కాశ్మీర్ అంశంలో పాకిస్తాన్కు బహిరంగంగా మద్దతు తెలపడం, ఇండియా పాక్ వివాదాల్లో పాక్ వైపు నిలవడం వంటి చర్యల కారణంగా భారత్ నుంచి టర్కీకి వెళ్లే భారతీయ సందర్శకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. టర్కీ పర్యాటక విభాగం తాజాగా విడుదల చేసిన గణాంకాలే దీనికి నిదర్శనంగా నిలిచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ టర్కీ' ఉద్యమం ఊపందుకుంది. టర్కీ ఉత్పత్తులు కొనొద్దని, టర్కీ పర్యటనలను మానుకోవాలని విస్తృత ప్రచారం జరిగింది. దీని ప్రభావంగా టర్కీ నుంచి భారత్‌కు జరిగే దిగుమతులు కూడా కొంతమేర తగ్గినట్లు సమాచారం. పర్యాటక రంగంలో భారతీయుల వాటా టర్కీకి పెద్దగా కాకపోయినా, రాజకీయంగా, ఆర్థికంగా భారత్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను టర్కీతో పాటు అజర్‌బైజాన్ కూడా వ్యతిరేకించాయి. ఈ అంశంలో పాక్‌కు మద్దతు ప్రకటించడంతో, ఇండియా టర్కీ సంబంధాల్లో మరింత దూరం పెరిగినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## 10 న సారనాథ్ బుద్ధవిహార్ కు చేరుకుంటున్న ధమ్మయాత్ర



**జహీరాబాద్, ఫిబ్రవరి 7 (మన వార్త):** ఈ నెల 10 మంగళవారం సాయంత్రం 6 గంటలకు 3వ ధమ్మయాత్ర బూచనెల్లి లో వెలసిన సారనాథ్ బుద్ధవిహార్ కు చేరుకుంటుందని స్థానిక బుద్ధవిహార్ కమిటి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. విహార్ లో ధ్యానం, బుద్ధవందనం, అనంతరం అక్కడే నిద్రించి మరుసటి రోజు బుధవారం మధ్యాహ్నం 11 గంటల 30 నిమిషములకు ధమ్మయాత్ర ప్రారంభమై, జహీరాబాద్ పట్టణం మీదుగా, హుగ్గెల్లి గ్రామ శివారులో ఉన్న ఎక్కెల్లి టౌన్ షిప్ ప్రాంగణానికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారని వివరించారు. ప్రపంచ శాంతిని కోరుకుంటూ కలబుర్గి సిద్ధార్థ బుద్ధవిహార్ నుండి నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు 4 వందల కిలో మీటర్లు కఠినమైన ధమ్మ పాదయాత్ర చేస్తున్న 70 మంది థాయిలాండ్, కర్ణాటక తెలంగాణ, మహారాష్ట్ర మాంక్, నన్, బంతోజీ (భిక్షువులు) లను కుల మతాలకతీతంగా స్థానిక ప్రాంత ప్రజలు స్వాగతం పలికి ఈ మహత్తర కార్యక్రమ విజయవంతానికి కృషి చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**శంకరపట్నం:ఫిబ్రవరి07(మనవార్త ప్రతినిధి)**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పూదరి సంతోష్ అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా శనివారం ఉదయం కేశవపట్నం గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 7** ధర్పల్లి మండల కేంద్రం లో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. టియుసిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ర్.రమేష్ పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేయనున్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రతి ఉద్యోగి వర్కర్ కి పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి చట్టాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం మొండి తనాని విడినాడి ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేయాలని లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫిబ్రవరి 12వ తేదీ జరిగే సమ్మెలో బీడీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ వర్కర్స్ ,మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడీలు హమాలీలు ,, విద్యుత్తు, హాస్పటల్, బ్యాంకు ,పోస్ట్ ఆఫీస్, రైల్వే వివిధ ఉద్యోగులు అందరు కూడా అధిక సంఖ్యలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో TUCI జిల్లా నాయకులు, ఆశన్న, మండల నాయకులు,సాయిలు, వీలాష్, సులోచన, సాయవ్వ, A, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గడ్కోల్ గ్రామంలో శ్రీలక్ష్మిగ్రామ సంఘం మీటింగ్ ఏర్పాటు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 7** సిరికొండ మండలం గడ్కోలు గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సంగమీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అన్ని విషయాల పైన సీసీ వనిత మేడం గారు మరియు సిరికొండ మండల ఏపీఎం సువర్ణ మేడం గారు సంఘ సభ్యులకు వివరంగా తెల్పడం జరిగింది.సంగం లో ఉంటే ఎన్ని లాభలో తెల్పడం జరిగింది.అనంతరం గ్రామ సంగం నందు సర్పంచ్ లత శంకర్ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారిని సన్మానించడం జరిగింది. ఇందులో ఐశ్వు స్వామి గ్రామ సంగం ప్రెసిడెంట్ స్వప్న గారు తదితరులు పాల్గొన్నారు.

## 3 వ ధమ్మయాత్రను విజయవంతం చేద్దాం



**జహీరాబాద్, ఫిబ్రవరి 7 (మన వార్త):** కర్ణాటక రాష్ట్రం కల్బుర్గి (గుల్బర్గ) నుంచి తెలంగాణ రాష్ట్రం నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు సుమారు 400 కిలోమీటర్లు కొనసాగుతున్న 3వ ధమ్మ యాత్ర ను విజయవంతం చేద్దామని బహుజన నాయకులు సిద్ధురావణ్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 9 సోమవారం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మాడ్గీ గ్రామ శివారుకు చేరుకుంటుందని, మరునాడు 10 వ తేది మంగళవారం సాయంత్రం బూచనెల్లీ సారనాథ్ బుద్ధవిహార్ కు చేరుకుని ఆ రాత్రికి అక్కడే ఉండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తేది 11 ఉదయం ధమ్మయాత్ర ప్రారంభమై హుగ్గెల్లి శివారు ఎక్కెల్లి టౌన్ షిప్ కు చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ మానవ శాంతి జీవనం కోరుతూ నిర్వహిస్తూ ఇట్టి ధమ్మ పాదయాత్రలో కుల మతాలకతీతంగా ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన నాయకులు సిద్ధూ రావణ్, రాచన్న, రాములు తదితరులు విజ్ఞప్తి చేశారు.

## వరుస చోరీలకు చెక్ ఆలయాల్లో సీసీ కెమెరాలు..

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 07 (మన ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఆలయాల్లో వరుసగా చోరీలు జరుగుతుండటంతో గ్రామాల్లో అప్రమత్తత పెరిగింది.దొంగతనాలను



అరికట్టేందుకు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో శనివారం పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ కులస్తులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.గ్రామ పోలీసు అధికారి ఆధ్వర్యంలో,హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి నేతృత్వంలో ఆలయ ప్రాంగణంలోని ముఖ్య ప్రదేశాల్లో నిఘా కెమెరాలు అమర్చారు.ఆలయాలు మాత్రమే కాకుండా గ్రామ కూడళ్ల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రమణారెడ్డి సూచించారు.సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించడం సులభమవుతుందని,దొంగతనాలను నివారించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు కర్ల లక్ష్మణ్,బోయిన రంజిత్,లింగు చంద్రమౌళి,సందవేని సురేష్,సందవేని రాజశేఖర్,కర్ల తిరుపతి,జంగిటి రమేష్,కర్ల కనకయ్య,జంగిటి రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాల తోనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు



**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 7(మన వార్త ప్రతినిధి )**ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని,ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ అన్నారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రహరీ కూలిపోగా పరిశీలించి ప్రహరీ మరమ్మత్తు కు చేయాల్సిన పనులను గూర్చి చర్చించి,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,హాస్టల్ లో విద్యార్థినీలకు చేస్తున్న వంట ను పరిశీలించి, పాఠశాలలో వసతులను గురించి ప్రిన్సిపాల్ సంగీత తో చర్చించారు. ప్రాథమిక పాఠశాలలోనీ విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని అందించాలని ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బోనగాం రమేష్,నాయకులు రోడ్డ మల్లేశం,బండి వేణు, టెంపుల్ డైరెక్టర్ గుబీరే చంద్రం,ఇస్కిల్ల ఆయిలయ్య,బోనాల మల్లేశం,కత్తి రమేష్,పూర్మ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ 10 ఏళ్ల ప్రస్థానంతో 18వ అభ్యర్థి ఘన విజయం...



**-18వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి భారీ ర్యాలీ...**

**-ప్రత్యర్థి గుండెల్లో మొదలైన దడ గుబులు...**

**-హాజరైన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 18వ వార్డులో శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అందే శంకర్ విజయాన్ని ఆకాంక్షిస్తూ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రతి గడపగడప తిరుగుతూ కారు గుర్తుపై ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ 10 ఏళ్ల ప్రస్థానంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని , ఎక్కడ కూడా రెండున్నర ఏళ్లలో అభివృద్ధి జరగలేదని , ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అధిష్టానం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ..ఎలాంటి హామీలు నెరవేర్చలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కెసిఆర్ కేటీఆర్ నేతృత్వంలో జరిగిన పనులు తప్ప ఎక్కడైన అభివృద్ధి జరిగిందా అని వార్డు ప్రజలను శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. 4 వేల పెన్షన్ , 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ 2500 వందల రూపాయలు , చదువుకున్న మహిళ విద్యార్థినిలకు స్కూటీలు , తులం బంగారం ఎమైంది..ఇచ్చారా అని వార్డు ప్రజలను అడిగారు. ఇప్పుడు అదే కేసీఆర్ ప్రభుత్వం ఉంటే 2000 పింఛన్ తో పాటు ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు చొప్పున పెంచే వారమని గుర్తు చేశారు. ఇప్పటికీ పట్టణాలలో పల్లెలలో కారే కావాలి..సారే రావాలని అంటూ నినాదాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రానున్న మూడు సంవత్సరాల తర్వాత మరల కేసీఆర్ ప్రభుత్వం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందే నర్సింహ్మా , చాట్లా అజయ్ కుమార్ , మచ్చ దయాకర్ , నామాల వెంకటేష్ , కొలను శేఖర్ , సోప్పరి రవి , వంగ సురేష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామ యువకుడికి సీఎం కప్ లో మూడు బహుమతులు



**-అథ్లెటిక్స్ పోటీల్లో గెలుపొందిన విజేతకు ఘన సన్మానం...**

**బెజ్జంకి,ఫిబ్రవరి 7(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో సీఎం కప్ లో భాగంగా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాడిచెట్టు బాబు కుమారుడైన తాటి చెట్టు మారుతి ప్రసాద్ అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్ జంప్ 100 మీటర్, 200 మీటర్స్ రన్నింగ్ లో మొదటి మూడు బహుమతులు లక్ష్మీపూర్ గ్రామం తరుపున గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి,గ్రామ పంచాయితీలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపి షాలువాత సత్కరించారు. అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కిస కవిత మాట్లాడుతూ మన ఊరు నుండి మండల స్థాయి, మూడు,మొదటి బహుమతులు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మరెన్నో బహుమతులు సాధించాలని లక్ష్మీపూర్ గ్రామ ప్రజలందరి తరపున కోరారు.ఈ కార్యక్రమలో ఉప సర్పంచ్ గంగాధర హరీష్,వార్డు సభ్యులు, ముక్కిస రత్నాకర్ రెడ్డి,బోనగిరి తిరుమల ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చిలువేరు రాజిరెడ్డి చిలువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమా సేనా బహ్రెయిన్ శాఖ ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేడ్కర్ 128వ జయంతి



**కొడిమ్యాల:ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** ఈ సందర్భంగా భీమా సేనా అధ్యక్షులు జై భీమ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాత రమాబాయి అంబేద్కర్ గారు తాను పడిన కష్టం అంతా ఇంతా కాదు. ఇల్లు ఇల్లు తిరిగి పిడికలు అమ్మి పైస పైస కూడబెట్టి ఒక్కపూట అన్నం తిని రెండు పూటలు పస్తులుండి ఆ తల్లి అనారోగ్యం పాలైనా, తన పిల్లలు అనారోగ్యం పాలైన వైద్య ఖర్చులకు ఉపయోగించకుండా తాను పోగుచేసిన డబ్బులను డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చదువుల కోసం పంపిన మహనీయురాలు మాత రమాబాయి అంబేద్కర్. అనారోగ్యంతో తన కళ్ళముందే తన పిల్లలు చనిపోయిన, అంబేద్కర్ చదువు పట్ల గాని పోరాటం పట్ల గాని ఎలాంటి ఆటంకాలు కలగానీయకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి మాత రమాబాయి అంబేద్కర్. ఇంతగొప్ప త్యాగం ఎవరు కూడా చేయలేరు అని ఆమె ఆ మహనీయురాలి త్యాగాన్ని స్మరించుకోవడం జరిగింది.ఆ త్యాగమూర్తుల ఆశయాలను నెరవేర్చ వలసిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని మాట్లాడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జై భీమ్ చంద్రశేఖర్, సభాధ్యక్షులు జై భీమ్ జాని, ఉప అధ్యక్షులు అనిల్ కుమార్,కార్యదర్శి విజయ్,ముఖ్య అతిథిగా జై భీమ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాసులు, మల్లయ్య, రాకేష్, దుర్గయ్య, సంజీవ్, గంగాధర్, ఆకాష్ రావు, అనిల్ కుమార్, సునీల్ కుమార్, రోషన్ లాల్, అర్మాన్ అలీ పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసానికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలి



**- జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులు:అభిలాష్ గౌడ్...**

**శంకరపట్నం:ఫిబ్రవరి07(మనవార్త ప్రతినిధి)**జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి యత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ గౌడ్ అన్నారు.దేశంలో మొట్ట మొదటి పాఠశాలలు నిర్మించి ఉచిత విద్యను దేశానికి అందించిన మహనీయులు,సమ సమాజ నిర్మాణం,మహిళా సాధికారత కొరకు సతీ సహగమనానికి వ్యతిరేకంగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని,అలాంటి వారి విగ్రహ ధ్వసం తెల్లాపూర్ లో జరగడం బాధాకరమని అన్నారు.బాధ్యులపై ప్రభుత్వం,పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకొని దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘం తరుపున డిమాండ్ చేశారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పూలే చైతన్య యాత్ర ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి మండలంలో దివ్య బాల స్కూల్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను జిల్లాఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి శనివారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు , టేబుల్స్ ఏర్పాటు , కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు , భద్రతా చర్యలు , సీసీటీవీ పర్యవేక్షణ , త్రాగునీరు , మరుగుదొడ్లు సదుపాయాలు , విద్యుత్ సరఫరా ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా , చట్టబద్ధంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామలింగం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం...



**-ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి...**

**-ఒక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ , కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఇల్లంతకుంట యువతకు కొత్త నాయకుడు

**-యువజన సంఘాల అధ్యక్షుడిగా రేగుల కార్తీక్ ఏకగ్రీవ ఎన్నిక..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 07 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల



కేంద్రంలో శనివారం నిర్వహించిన యువజన సంఘాల సమావేశంలో రేగుల కార్తీక్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు రేగుల కార్తీక్ మాట్లాడుతూ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామంలో క్రీడలు, సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి యువతను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, యువకులు పాల్గొని కార్తీక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన అధ్యక్షుడిని సర్పంచ్ ఎం రాజు, మాజీ అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిడి సంజీవ్, కునబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, వార్డు సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి...



**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మనవార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 8 , 9 వ తేది లలో మున్సిపాలిటీ పరిధిలో గల భువనగిరి , యాదగిరిగుట్ట , ఆలేరు , పోచంపల్లి , చౌటుప్పల్ , మోత్కూర్ మున్సిపాలిటీ లలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని , కావునా ఓటర్లుగా ఉండి ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్య (ఫెసిలిటేషన్) కేంద్రాలకు హాజరై తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎన్నికల విధి ఆర్డర్ , ఓటర్ ఐడి కార్డు , ఫారం-12 పోస్టల్ బ్యాలెట్ కోసం సంబంధిత సౌకర్య కేంద్రానికి వెళ్లి అక్కడే పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తారు. అధికారులు సౌకర్య కేంద్రంలోనే వెంటనే ఓటు వేసి , సంతకం చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను అదే రోజు అదే కేంద్రంలో సమర్పించ వలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 07 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామంలో బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భపూర్‌లో బాల్య వివాహాలు నిషేధం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీసీడీవో ఎస్. సునీత, గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు పరిరక్షణకు బాల్య వివాహాల నివారణ ఎంతో అవసరమని తెలిపారు. బాలికలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 120 మంది భక్తులతో పాదయాత్ర చేపట్టిన సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి




**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మండలం ఫిబ్రవరి: 07** శివ భక్తుల బృందంతో కలిసి ఉత్సాహంగా ఆటపాట భక్తిశ్రద్ధలతో కూడిన భజనలో పాల్గొన్న సర్పంచ్‌గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి,తో సహా సుమారు 120, మంది శివ భక్తులతో పాదయాత్ర ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్ - గొల్లపెల్లి గ్రామానికి చెందిన శివ భక్తులు శివ కేశవ ఆలయం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు శనివారం పాదయాత్ర నిర్వహించారు, ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా పది రోజుల ముందు ఇరు గ్రామాల భక్తులు కలిసి గ్రామస్తులు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని పాదయాత్ర నిర్వహిస్తారు అందులో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు బొప్పాపూర్ శివ కేశవ ఆలయం నుండి సర్పంచి ఇల్లెందుల గీతాంజలి తో సహా సుమారు 120 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు,మార్గమధ్యమంలో భక్తబృందంతో సహా సర్పంచి ఇల్లెందుల గీతాంజలి భక్తి పాటలతో ఆటపాట భజన కార్యక్రమంలో పాల్గొన్నారు,మాజీ ఎంపీటీసీ వంగాల వసంత్ కుమార్, వంగాల శ్రీనివాస్, మొడుసు బాపురెడ్డి భక్తులకు పండ్లు ఫలాలు, మజ్జిగను అందజేశారు,ఈ యొక్క కార్యక్రమంలో భజన భక్తులు శాతాని మల్లారెడ్డి, చింతల ధర్మయ్య, చల్ల మహేందర్ రెడ్డి,మొడుసు బుచ్చిరెడ్డి, వరుస కృష్ణారి, ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, మార్పు దామోదర్ రెడ్డి, ల్యాగల లక్ష్మణ్, వరుస శ్రావణి, మొడుసు లక్ష్మి, ఇల్లెందుల జ్యోతి, ల్యాగల పుష్పలత, జర్నలిస్టు బెస్త నరేష్ తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి మాతా రామాబాయ్ 128వ జయంతి



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండల్ ఫిబ్రవరి:07** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రామాబాయ్ 128వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగ రచనకు ప్రత్యక్ష కారణం మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అయితే పరోక్షంగా తల్లి రా మాబాయ్ కారణం, తరాల జాతి పిల్లల భవిష్యత్ కోసం తన పిల్లలను త్యాగం చేసిన త్యాగశీలి తల్లీ రామాబాయ్, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డమీది సాయి చంద్, ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి గ్రామంలో 128, వ జయంతి వేడుకల్ని నిర్వహించరులిఈ కార్యకమానికి ముఖ్య అధితిగా రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, గుర్రాల రాజి రెడ్డి, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్, 9 వార్డు సభ్యులు పాశం హరీష్,స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు మారుపాక హరీష్, ముద్రకోళ్ల సాయి ప్రేమ్, పందిర్ల సుధాకర్ గౌడ్, ఎండీ జబ్బార్,ఫీల్డ్ అసిస్టెంట్ అందే చందయ్య, శ్రీనివాస్, తీగల ప్రకాష్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు పసుల బాల కిషన్, పాశం అశోక్,పుట్టి సన్నీ,కొర్రి ప్రణయ్,అందే సురేష్, పాశం సాగర్, బండి సత్తయ్య, పెండ్యాల లక్ష్మి, నర్సయ్య, అందే సమూయేల్, అందే దేవ చెద్రం, ఎండీ షాకీర్ అందే లింగం, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 2వ సాధారణ, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023 అమలు



**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2వ సాధారణ మున్సిపాలిటీ , మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు గాను సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023అమలుచేయడమైనది . ఫిబ్రవరి 9 సాయంత్రం 05:00 గంటల నుండి ఫిబ్రవరి 12 ఉదయం 07:00 గంటల వరకు అమలులో ఉంటాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, కర్రలు, లాఠీలు, రాళ్లు, కొడవళ్ళు, గొడ్డళ్ళు ఇతర ప్రాణాంతక ఆయుధాలనుకలిగిఉండటాన్ని పై తెలిపిన చట్టం ద్వారా నిషేధించబడింది. ఈ ఆంక్షలు ముఖ్యంగాచేర్యాల ,హుస్నాబాద్, దుబ్బాక , గజ్వేల్ మున్సిపాలిటీపరిధిలోఅమలులోఉంటుంది. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది,నిజమైనఅంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షలలో మినహాయింపు ఉంటుంది. పై నిబంధనలు ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా చట్టం ప్రకారం ప్రాసిక్యూట్ చేసిశిక్షార్హులుగాపరిగణించబడుతుందనిప్రజలకుతెలియజేయడమైనది.

## 4 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మర్కంటి వరలక్ష్మి-కనకయ్య



**-4 వ వార్డ్ అభివృద్ధి లక్ష్యం వరలక్ష్మి కనకయ్య...**

**గజ్వేల్ ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి మర్కంటి వరలక్ష్మి కనకయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా మర్కంటి వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు, బిఆర్ఎస్ పార్టీ హయాంలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి చెందిందని 4 వ వార్డు అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఆదర్శవంత వార్డుగా తీర్చిదిద్దడం కోసమే మీ ముందుకు రావడం జరిగిందని 4 వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని వార్డులో ఏ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం కోసం మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు...



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట నగర పరిధిలోని వేములవాడ కమాన్ సమీపంలోగలశ్రీరాజరాజేశ్వరి దాబాను శనివారంమున్సిపల్ టూ టౌన్ పోలీస్ అధికారులు సంయుక్తంగాసీజ్,చేశారు. గత ఫిబ్రవరి 4 రాత్రి 09:30గంటల సమయంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తో కలిసి నగరంలో ఆకస్మికతనిఖీలునిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హనుమాన్ నగర్‌లోని రాజరాజేశ్వరి దాబాలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండటాన్ని కమిషనర్ స్వయంగా గుర్తించారు. అదే రోజు రాత్రి దాబా యజమాని పోదేన్ల దశరథంతో పాటు మద్యం సేవిస్తున్న ఇతర వ్యక్తులపై సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, శనివారం ఫిబ్రవరి 7 సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్, టూటౌన్ పోలీసులు కలిసి సదరు దాబాను అధికారికంగా సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మాట్లాడుతూ.. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దాబాలలో ఎవరైనా అక్రమంగా మద్యం వ్యాపారం చేసినా, సిట్టింగ్ ఏర్పాటు చేసినా లేదా బెల్ట్ షాపులు నిర్వహించినా వాళ్ల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలియజేశారు.

## ఏండ్ల సమస్య పరిష్కరించిన సర్పంచ్ వినోద్



**కొడిమ్యాల:ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి**కొడిమ్యాల మండలం సూరంపేట, మరియు గంగారం తండా కు వెళ్లే ప్రధాన రహదారి రోడ్డుకు అడ్డుగా వున్నా పురాతన చింత చెట్టు నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బంది గురించేస్తుంది ఇన్ని రోజులు ఎవరు పట్టించుకోకపోవడం వలన చాలా ప్రమాదాలు జరిగాయి పరిస్థితి గమనించిన నూతన సర్పంచ్ వినోద్ మరియు గంగవ్వ స్థానిక ప్రజలతో మరియు విద్యుత్ త్ డిపార్ట్మెంట్ సూరంపేట లైన్మెన్ వెంకటేశ్వర్లు మరియు స్థానిక గ్రామ హెల్పర్ సుమన్ సహకారంతో చెట్టు తొలగించారు

## మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే మంచి నాయకుల్ని ఎన్నుకోవాలి...

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే వార్డుల కోసం పాటుపడే నాయకులని ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి , భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో




మున్సిపల్ కమిషనర్ రామలింగం , ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి , మోత్కూర్ మున్సి పాలిటీ పరిధిలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ , పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ శ్రీనివాస్ , కమిషనర్ అంజన్ రెడ్డి , చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం వలన వార్డుల అభివృద్ధిలో ముందు వుంటాయని తెలిపారు. మీరు మీ వార్డులలో కూడా మా ఓటు ని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటు ని వినియోగించుకుంటామని బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , విద్యార్థులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ కుమార్ తో వార్డు అభివృద్ధి



**– సిద్దం ఉజ్వల్ రెడ్డి...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 7 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గౌని రాజ్ కుమార్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి 14 వార్డు అభివృద్ధిలో భాగస్వాముల కావాలని ఆ వార్డు ఓటర్లను కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గం నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి కోరారు. జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 14 వ వార్డు వార్డు అభ్యర్థి గౌని రాజ్ కుమార్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, సేవా స్వభావం గల గౌని రాజ్ కుమార్ ను కౌన్సిలర్ గా గెలిపించాలని ఓట్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అంజన్న, కాశీనాథ్, రవి, పవన్, ముజాఫర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**–ప్రజా పాలన ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలి...**

**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మూడవ రోజు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే రానున్న కాలంలో ఆలేరు పట్టణంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. అభివృద్ధి , సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ జెండాను ఎగర వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**మానకొండూర్/శంకరపట్నం ఫిబ్రవరి07(మనవార్త ప్రతినిధి)** కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ డివిజన్లతోపాటు మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.శనివారం కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్ గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ,, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 40-45 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని,దీంతో బీఆర్ఎస్,బీజేపీల ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీలు ఉనికి కోసం తండ్లాడుతున్నాయన్నారు.సైద్ధాంతిక వైరుధ్యాలు కలిగిన ఆ రెండు పార్టీలు ఎన్నికల కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు.బీఆర్ఎస్,బీజేపీల వల్ల అభివృద్ధి సాధ్యం కాదని,గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలుచేస్తున్నదని మంత్రి చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కొత్తగా పేర్ల నమోదుకు అవకాశం కల్పించిందన్నారు.దొడ్డ బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపులు నింపుతున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వడ్డీలేని రుణాలు అందజేసిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం విద్యావంతులైన యువతీయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని శ్రీధర్ బాబు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి,ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు.ఇప్పటికే గ్రూపు-1,గ్రూపు-2,గ్రూపు-3, గ్రూపు-4 పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు.అలుగునూరు అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు.గోపును గెలిపిస్తే అల్గునూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని, అల్గునూరు చౌరస్తాను మోడల్ చౌరస్తాగా తీర్చిదిద్దుతామన్నారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,,అందరికీ అందుబాటులో ఉండే గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని,నిధుల మంజూరులో అల్గునూరుకు అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు.ఉన్నోడికి, లేనోడికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి,డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్,పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,నాంపల్లి తిరుపతి,గొట్టె మధు,దండు రాజేష్,పొన్నాల సంపత్ తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**శంకరపట్నం:ఫిబ్రవరి07(మనవార్త ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ కు వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాళ నవీన్ యాదవ్ ను శనివారం యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.2025 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన నవీన్ యాదవ్ ను సంఘం నాయకులు ఆత్మీయంగా అభినందించారు.ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్,జిల్లా అధ్యక్షుడు గొర్ల కొమురయ్య యాదవ్,యాదవ చైతన్య వేదిక నాయకులు గొర్ల అనిల్ యాదవ్,కేశవేని రవి యాదవ్ ఉన్నారు



### రాచర్ల గొల్లపల్లి లోని కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో పిల్లలకు గాని రోడ్లపండి ప్రయాణిస్తున్న మహిళలను గాని కోతులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి



**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:07** కావున గొల్లపల్లి గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులు పాల్గొని రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ వారికి సంఘాల నుండి డబ్బులు ఇస్తూ కోతుల బెడద నుండి మమ్ములను కాపాడాలంటూ ప్రతి ఒక్కరు ముందుకు వస్తూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొంటున్నారు కోతులు పట్టుట కు అన్ని కుల సంఘాలు గ్రామపంచాయతీలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ కి డబ్బులు అప్పగించడం అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ పాల్గొనడం జరిగింది అదేవిధంగా మరియు గ్రామంలో ప్రతి ఒక్క సంఘ సభ్యులు కలిసి కోతుల బెడద నుండి పంటలను మరియు స్కూలుకు వెళ్లే పిల్లలను బెదిరిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే మరియు గ్రామంలో ఏ వీధికి పోయిన కోతులు విపరీతంగా ఉండడంతో వీధి వెంబడ నడుస్తున్నటువంటి మహిళలపై మరియు పెద్దమనుషులపై కోతులు దాడికి దిగడంతో నానా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులను ఇట్టి కోతుల బెడదను దృష్టిలో పెట్టుకొని రాచర్ల గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, కలిసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు మరియు ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గం పాల్గొన్నారు .

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘన విజయం



**–మాజీ శాసనసభ్యులు కొండ బాల కోటేశ్వరరావు...**

**మధిర, ఫిబ్రవరి7( మన వార్త ):**మధిర మున్సిపాలిటీకి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘనవిజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా మధిర మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మధిర మాజీ శాసనసభ్యులు కొండ బాల కోటేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని సుజాతకి ఆ వార్డు ఇన్చార్జిలకి సుజాత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ జెండాను అనాదిగా ఆదరిస్తున్నారన్నారు.అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిల్‌కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ప్రలోభాలకు లొంగకుండా,అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ని ఆదరించాలని కోరారు.ఈ సమావేశంలో చావా రామకృష్ణ,ఎస్. నాగేశ్వరావు,దెందుకూరు మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం,బోడెపుడి గోపీనాథ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట డేవిడ్, గద్దల కృష్ణ,తాళ్లూరు రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్, పసుపులేటి మాధవ్,గుర్రం భాస్కర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జీవో నెంబర్ 25ను వెంటనే సవరించాలి..

**–టిపిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7, మన వార్త ప్రతినిది.** ప్రాథమికపాఠశాలలమనుగడకుఅడ్డంకిగామారినరేషనలైజేషన్ జీవో నెంబర్ 25 ను సవరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లాప్రధానకార్యదర్శి సుంచు నరేందర్,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గజ్వేల్ జోన్ కార్యాలయంలో మండల బాధ్యులు టిపిటిఎఫ్ సీనియర్ నాయకులతో రేషనలైజేషన్ జీవో పై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ప్రాథమిక పాఠశాలలు పునాదులని అలాంటి ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేలా జీవో నెంబర్ 25 ఉన్నదని వెంటనే దానిని సవరించాలని,తరగతికొక ఉపాధ్యాయున్నినియమించాలని,ప్రతి ప్రాథమికపాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టును మంజూరుచేయాలని,వ్యాయామ కంప్యూటర్ ఉపాధ్యాయులనునియమించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాలను అనుసంధానం చేస్తూ, పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు.ఉన్నత పాఠశాలల్లో గతంలోతెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియాలు ఉండడం వలన ఆయా మీడియాలకనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను మంజూరిచేయడంజరిగిందని, ప్రస్తుతం ఎక్కువ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం మాత్రమే ఉండడం వలన ఆయా పాఠశాలల్లో మంజూరి అయిన ఉపాధ్యాయ పోస్టులు రేషనలైజేషన్ జీవోతోతగ్గిపోతాయని,రేషనలైజేషన్ జీవోతో సంబంధం లేకుండా విద్యార్థుల సంఖ్య 200 దాటిన ప్రతి ఉన్నత పాఠశాలకు అదనపు సబ్జెక్టు పోస్టును కేటాయించాలని, వ్యాయామ,కంప్యూటర్ ఉపాధ్యాయులను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రం,రాష్ట్ర కౌన్సిలర్ రాజులు,జిల్లా కౌన్సిలర్ శంకర్,గజ్వేల్,జగదేవ్ పూర్, వర్గల్, రాయపోల్ మండలాల అధ్యక్షులు, నాగరాజు, సత్తయ్య, నర్సయ్య,గోవర్ధన్ రెడ్డి, మర్కుక్ మండల ప్రధాన కార్యదర్శి,వెంకటయ్య,యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# 4.5 కోట్లతో హైటెన్షన్ రోడ్డుకు సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**–133 డివిజన్లో అభివృద్ధి పండుగ వేలాది మందికి ఊరట...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఫిబ్రవరి 7 మన వార్త :** అల్వాల్ సర్కిల్లోని 133 డివిజన్ మచ్చబొల్లారం అత్యంత కీలకమైన హైటెన్షన్ రోడ్డు 4.5 కోట్ల (నాలుగు కోట్ల యాభై లక్షల) అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ శనివారం ఘనంగా భూమిపూజ చేశారు. కార్పొరేటర్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. జిహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు అయ్యేలా కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో ఈ దీర్ఘకాలిక ప్రజా సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ హైటెన్షన్ రోడ్డులోని అభివృద్ధి పనులు వీబీఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ఎస్ఎన్ రెడ్డి కాలనీ వరకు చేపట్టనుండగా, ఈ రహదారి ద్వారా అల్వాల్ హిల్స్, సిటిజన్ కాలనీ, మంజీరా కాలనీ, హెచ్ఎమ్‌టీ కాలనీ, వీబీఆర్ కాలనీ, ప్రెసిడెన్సీ కాలనీ, పంచశీల్ ఎన్‌క్లేవ్, ఎస్ఎన్ రెడ్డి కాలనీ, మంగాపురం తదితర అనేక కాలనీలు జాతీయ రహదారితో అనుసంధానమై ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ అంతరాయాలు, వాహనదారుల అవస్థలు తీవ్రంగా పెరిగాయి.దెబ్బతిన్న రహదారి కారణంగా స్థానిక ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కాలనీవాసుల దీర్ఘకాలిక డిమాండ్‌కు స్పందించి ఈ భారీ సీసీ రోడ్డు పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ రహదారి అభివృద్ధితో రోడ్డు భద్రత మెరుగుపడటంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు తగ్గి జాతీయ రహదారికి చేరుకునే మార్గం మరింత సులభతరం కానుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అంతటా నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కాలనీ అధ్యక్షులు, ఆర్‌డబ్ల్యుఏ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని ఈ కీలకమైన ప్రజా సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, ప్రసన్న కుమార్, భూపాల్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, విఘ్నేష్, జోయల్, పవన్, సతీష్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రావు, వికాస్ రావు, లక్ష్మణ్ రావు, ప్రేమ్ సాగర్ రావు, నర్సింగ్ గౌడ్, సురేందర్ రెడ్డి, రాజేందర్ యాదవ్, నర్సింగ్ రావు, విఠల్ రెడ్డి, నరేందర్ రావు, రామ్ చంద్ర, భాస్కర్ రెడ్డి, రాజేష్ రావు, రాజ్‌కుమార్, విజయ్, ఇంద్రా రెడ్డి, ఫాతిమా, సురేందర్ రెడ్డి, గిరిధర్ రావు, రాజు, మధుసూదన్, నర్రా శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, గోనే శ్రీనివాస్ రెడ్డి, సంకేత్, కులకర్ణి, రఘునాథ్, శివ, సంజీవ్, సాయి కుమార్, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు:అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డు రెడ్డి, సహదేవ్, సుభాష్ గౌడ్, చౌదరి, సందీప్ రెడ్డి, విష్ణు, వెంకటేష్, రాము, దేవా, శకుంతల నాయుడు, సెల్వరాజ్, కవిత, అరుణ, నీలావేణి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయితే తమ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, వేలాది మంది ప్రయాణికులకు దీర్ఘకాలిక ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉంగరం గుర్తు స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ గెలవడం ఖాయం అంటున్న సుభాష్ నగర్ కాలనీ



**కల్వకుర్తి ఫిబ్రవరి 6మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డు ఉంగరం గుర్తు స్వసంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ సుభాష్ నగర్ కాలనీలో బ్యాండ్ బాజాలతో గెలుపు ర్యాలీల ఇంటింటి ప్రచారం చేపట్టిన ఉంగరం గుర్తు లలిత గణేష్ యాదవ్ శుక్రవారం వార్డులో ఉదయం నుండి రాత్రి వరకు సుభాష్ నగర్ కాలనీ ఎనిమిదో వార్డులో ప్రతి గల్లి గల్లి తిరుగుతూ విస్తృత స్థాయిప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీ వాసులుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలు పనిచేసిన లలిత గణేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదని కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని ఆయనకు స్వచ్ఛందంగా సుభాష్ నగర్ కాలనీ ప్రజల కోరిక మేరకు 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ఉంగరం గుర్తు నుండి పోటీ చేయడం జరిగిందని తమ ఓటు అతనికేనని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ ఉంగరం గుర్తు అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి వీధి, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన తమకు ఉందని 24 గంటలు సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి అధికారులతో నాయకులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ చాలా వెనుకబడిందని సుభాష్ నగర్ వార్డులో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు, విద్యుత్ సమస్యలు,తాగునీటి (నల్ల) సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చొరవ చూపుతారని హామీ ఇచ్చారు. సామాన్యుడి గొంతు మున్సిపాలిటీలోవినిపించాలన్నా సుభాష్ నగర్ కాలనీ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో కోడెల లలిత గణేష్ యాదవ్ తో పాటు బిక్షపతి. శీను. విక్రమ్. ప్రశాంత్. రమేష్.హరి. శీను. శంకర్. బన్నీ ఎనిమిదవ వార్డ్ సుభాష్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## పెబ్బేరు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు...



**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు. ఫిబ్రవరి07 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం పెబ్బేరు మున్సిపాలిటీలోని ఆరోవ వార్డు నుంచి 12వ వార్డు వరకు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ రావు, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని,అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు తీసుకువస్తానన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీకి అత్యధిక నిధులు తీసుకువచ్చి సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయ లేదన్నారు. పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసి,అవినీతి అక్రమాలకు పాల్పడే ప్రజా ప్రభుత్వంలోనే అహంకారుల మాటలు నమ్మకండని,రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని,మహిళల పేరునే ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే మున్సిపల్ శాఖ ఉందని, మునిసిపాలిటీల అబివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాలన అస్తవ్యస్థంగా మారిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తనను పెబ్బేరు పట్టణంలో అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రాంచంద్రారెడ్డి,జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్,సాయిచరణ్ రెడ్డి,మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి,యాపర్ల రాంరెడ్డి,గుమ్మడం వెంకటరామిరెడ్డి,శ్రీహరి రాజు,రాజశేఖర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్లు, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


## అవకాశం ఇవ్వండి 16వ వార్డు అభివృద్ధి నా బాధ్యత...






**మధిర, ఫిబ్రవరి7( మన వార్త )**మధిర మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి మల్లాది హనుమంతరావు విజిల్ గుర్తు" పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 16వ వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థులకంటే ప్రచారంలో ఓటర్లను తనదైన శైలిలో ఆకర్షిస్తున్నారు మల్లాది హనుమంతరావు. తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధి కి తోడ్పాటు చేసే పనులు సిసిరోడ్లు, డ్రైవేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరిస్తూ.. ప్రచారంలో ముందుకెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జరిగే మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో " విజిల్ గుర్తు పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాడికల్ లో ఘోర రోడ్డు ప్రమాదం



**శంకరపట్నం:ఫిబ్రవరి07(మనవార్త ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లె గ్రామం నుండి ఇసుక లోడ్ చేసుకొని సిద్దిపేటకు వెళుతుండగా మార్గమధ్యలో తాడికల్ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ఇసుక లారీ డ్రైవర్ సురేష్ జాగ్రత్తగా నడుపుతూ కరీంనగర్ నుండి యూరియా లోడ్ చేసుకొని కరీంపేట గ్రామానికి యూరియా లోడ్ తో వెళుతున్న లారీని ఢీకొట్టడంతో ఆ లారీ బోల్తా పడి వెనుక భాగం నుజ్జు నుజ్జు అయింది. అదే క్రమంలో హుజురాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 70 మంది ప్రయాణికులతో కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపు వస్తుండగా ప్రమాదాన్ని గమనించిన ఆర్టీసీ డ్రైవర్ శ్రీకాంత్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును అదుపు చేసి రోడ్డు పక్కకు దించడంతో బస్సు వెనుక భాగంలో కూర్చున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వాళ్ల పై కఠిన చర్యలు తప్పవు...



**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7, మన వార్త ప్రతినిధి** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవాళ్లపైశాంతిభద్రతలకు విఘాతం కలిగించే వాళ్ల పై సిద్దిపేట పోలీస్ శాఖ ఇకపై మరింతకఠినంగావ్యవహరించనుంది. ఇప్పటివరకు కేవలం జరిమానా మాత్రమే విధించేవారు, కానీ ఇకపై ఈ- పెట్టీ కేసుల్లో కూడా జైలు శిక్ష విధించబడుతుందని తెలియజేయడమైనది. మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు చేయడం లేదాప్రజలకు ఇబ్బంది కలిగించే వాళ్ల పై కేసులునమోదుచేయబడతాయి. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలి. ఎక్కడైనా బహిరంగ మద్యపానం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారంఅందించవలసిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వాళ్ల వివరాలు అత్యంతగోప్యంగాఉంచబడతాయి అని తెలియజేశారు.

## రాష్ట్రంలోనే రామాయంపేట ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా...



**రామాయంపేట ఫిబ్రవరి 7 ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట గజ్వేల్ తరహా రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తామని రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ లోని ఒకటి ఏడు ఐదు వార్డులలో ఆయన ప్రచార నిర్వహించారు, ప్రచారంలో పాల్గొన్న ఆయనకు మహిళలు మంగళహారతులతో వీర తిలకం దిద్దుతూ, శాలువాలతో సన్మానం చేస్తూ ఘన స్వాగతం పలికారు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి లావణ్య కౌన్సిలర్ అభ్యర్థులు నాగరాజు పుష్పాంజలి రమేష్ రెడ్డిల తో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ను గెలిపించుకుంటామని రామాయంపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసుకుంటామంటూ ప్రజలు ఆయనకు మంగళహారలతో ఘన స్వాగతం పలికారు, ఇంటింటా తిరుగుతావ్ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకుడు మైనాపల్లి హనుమంతరావు గజవాడ నాగరాజు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మైపాల్ రెడ్డిలు మాట్లాడుతూ రామయంపేట మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని, రామయంపేట మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని సిద్దిపేట గజ్వేల్ తరహా రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని వారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదోడి సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని అందరూ సమానంగా తినాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని వారన్నారు ఆడపిల్ల జన్మిస్తే అమ్మాయి కుటుంబం సభ్యులు 25 వేలు చెల్లిస్తే తాను ఒక 25000 వేసి 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగుతుందని, ఇంటి నిర్మాణానికి జాగలేని వారికి 60 గజాలలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరాసేనారెడ్డి, నిజాంపేట మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, చింతల యాదగిరి, కృష్ణారెడ్డి, దేమే యాదగిరి, రాజు రెడ్డి, లింగం గౌడ్, సుధాకర్, బిక్షపతి, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం...



**రామయంపేట ఫిబ్రవరి 7 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని ఐదవ వార్డ్ మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రామాంపేట మున్సిపాలిటీ అభివృద్ధిలో పరుగులు తీస్తుందని ఆయన అన్నారు, రామంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటూ కౌన్సిలర్ అభ్యర్థి పుష్పాంజలి రమేష్ రెడ్డితో పాటు వార్డు ఇన్చార్జ్ రాజిరెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని రామాయంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గా లావణ్య నాగరాజును ప్రకటించడం జరిగిందని ఆయన ప్రచారంలో సూచించారు, ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పతకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేయడం జరుగుతుందని 12 వార్డులలో సైతం కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని, మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరుగుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థి పుష్పాంజలి రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, విప్లవ్ కుమార్, వార్డు ఇన్చార్జిలు రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చిరంజీవి, బిక్షపతి, రాజాసింగ్. తదితరులు పాల్గొన్నారు

## ఆల్ పాస్టర్స్ క్రైస్తవుల ఆత్మీయ ఐక్యవేదిక గళం




**బూర్గంపాడు, మన వార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోగల మర్రికుంట గ్రామం ధనసరి శ్రీను గృహం నందు ఆల్ పాస్టర్స్ ఆత్మీయ ఐక్యవేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న సుమారు వందమంది సేవకుల కుటుంబాలు ఈ కార్యక్రమనికి హాజరై స్తుతి స్తోత్ర గానాలతో ప్రభువుని ఘనపరిచారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవ కుటుంబాల పట్ల సోదర భావం కలిగి ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డికి క్రైస్తవ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పాస్టర్ ధనసరి శ్రీను వివరించగా సానుకూలంగా స్పందించిన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి క్రైస్తవ కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పాస్టర్ డా" రేవ జాన్ విల్సన్ తో పాటు మరికొందరు పాస్టర్స్ పాల్గొని వారి గళాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినిపించేలా స్వరమెత్తారు. వీరితోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మర్రికుంట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏ ఈ రియాజుద్దీన్



**చేగుంట ఫిబ్రవరి 08,( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం చందాయిపేట్ గ్రామాన్ని మండల హౌసింగ్ ఏ ఈ, రియాజుద్దీన్ శనివారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను పరిశీలించారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంలో వాడవలసిన ఇసుక,, కంకర, సిమెంట్, సలాక, ఏ పనిని ఎలా, కలిపి వాడాలనే దానిపై లబ్ధిదారులకు తెలియజేశారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం పనులు జరుపుకుంటే వెంట వెంటనే బిల్లులు రావడానికి తాను కృషి చేస్తానని లబ్ధిదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కారోబార్ ఎల్లమేశ్వర్, లబ్ధిదారులు సాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డు అభివృద్ధి నా బాధ్యత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**-ప్రజలకు సేవ చేయడమే మా కుటుంబ లక్ష్యం...**

**-16వ డివిజన్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి...**



**కల్వకుర్తి ఫిబ్రవరి 7 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హరీష్ రెడ్డి 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చేతి గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 16వ వార్డులో కౌన్సిలర్ లలిత వెంకట్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థులకంటే ప్రచారంలో ఓటర్లను తనదైన శైలిలో ఆకర్షిస్తున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ 16 వార్డు అభివృద్ధి కి తోడ్పాటు చేసే పనులు సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరిస్తూప్రచారంలో ముందుకెళ్తున్నారు. కౌన్సిలర్ అభ్యర్థి లలిత వెంకట్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నారన్నారు. ఈ నెల 11న జరిగే కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి 16వ వార్డ్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాసుల రాజు యాదవ్. చక్రం. విక్కీ. బాల గౌడ్. సాలం. అబ్బు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బుల్లెదు విజయకుమారి గెలిపించడి



**మధిర, ఫిబ్రవరి7(మనవార్త):**20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుల్లెదు విజయ కుమారి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా హనుమంతరావు భట్టి విక్రమార్క సూచన మేరకు ప్రత్యేక ప్రచారాన్ని చేపట్టి బొల్లెద్దు విజయ కుమారి ని హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని అభ్యర్థించారు అలాగే భట్టి విక్రమార్క మధిర పట్టణ అభివృద్ధికి అధునాతన హంగులతో నూతన బస్ స్టాప్ నూతన కోర్టు సముదాయం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగులు ఆన్లైన్లో రోడ్ల విస్తరణ మధిర మడుపల్లి మడుపల్లి వెళ్ళుటకు వైరా నదిపై వంతెన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీటితోపాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు నూతన రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇల్లు అలాగే రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ 12000 రైతు భరోసా ఆర్థిక సహాయం సన్న వడ్లు పండించిన రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇలా ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కొరకు సంక్షేమ పథకాలు ఒకవైప చేపట్టడం జరిగిందని అందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో గెలుపొందించే విధంగా ప్రజల ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గౌర్రాజు శ్రీనివాసరావు ప్రతాప్ గోపి నల్లపు శ్రీనివాస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## 9వ వార్డులో ఉద్యమత అశ్విని వినూత్న ప్రచారం....



**రామయంపేట ఫిబ్రవరి 7 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఉద్యమ నేత పోచమ్మ అశ్విని తన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ప్రచారంలో భాగంగా నేడు బీడీలు చుడుతూ వినూత్నంగా ప్రచారం చేశారు మహిళలతో కలిసి బీడీ కార్మికుల వద్ద బీడీలు చూదుతో ఓట్లను అభ్యర్థించారు, రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం తాను చూసి చేస్తానని 9వ వార్డులో ఆదరించి ఒక్కసారి అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కొట్లాడైనా నిధులను తీసుకువచ్చి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఉద్యమ నాయకురాలిని ఆదరించి ఆశీర్వదించి గెలిపించి మునిసిపాలిటీకి పంపించాలని ఆమె ఓటర్లను కోరారు, పోచమ్మల అశ్విని శ్రీనివాస్ తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## 20వ వార్డులో గెలుపు దిశగా దూసుకుపోతున్న వరయోగుల మురళీధర్ స్వామి



**-ఇంటింటి ప్రచారం నిర్వహించిన మురళీధర్..**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7,మన వార్త ప్రతినిధి**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక 20వ వార్డు బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వరయోగుల మురళీధర్ స్వామి పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మురళీధర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో బీజేపీ కౌన్సిలర్ 20వార్డు అభ్యర్థిగా వార్డులో పోటీచేస్తున్నానన్నారు. స్థానికుడిగా ఉండడం వార్డులో ప్రతి ఒక్కరితో అన్ని వర్గాలతో పరిచయం ఉండడం వార్డు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రధాన సమస్య వార్డులో త్రాగు నీటి సమస్య ప్రతి కాలనిలలో వాటర్ ట్యాంక్ నిర్మించిబోర్వేయిస్తామన్నారు. మురికి కాలువలు నిర్మించడం స్ట్రీట్ లైట్లు, ప్రతి అర్హులైన వారికి ఇండ్లు ఇంటి స్థలాలు ఇప్పిస్తామన్నారు. వార్డు ప్రతి సమస్యలపై చర్యలు తీసుకోవడంతొ పాటు వార్డులో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. వార్డులో ఉన్న బురుజును అభివృద్ధి చేస్తానన్నారు. బిఆర్ఎస్ హయాంలో హుస్నాబాద్ పట్టణం ఏలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పాలనలో కూడా రెండేళ్ల కాలంలో హుస్నాబాద్ లో ఏలాంటి అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. శనివారం 20వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ పార్టీ తరపున వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ద్వారా ప్రత్యేకంగా నిధులు తెచ్చి వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికిఅందచేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఆందోళన



**గజ్వేల్ ఫిబ్రవరి 07, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్నసాగర్ భూనిర్వాసిత (ఆర్ అండ్ ఆర్) కాలనీలో శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం మాజీ మంత్రి హరీశ్ రావు కాలనీకి విచ్చేస్తుండగా ఈ ఘటన జరిగింది. గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మరియు మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఆందోళనకు దిగారు. తమకు అన్యాయం చేసిన హరీశ్ రావు కాలనీకి రావద్దంటూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు మరియు ఆందోళనకారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇరు వర్గాలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడంతో పరిస్థితి వేడెక్కింది. ఆగ్రహావేశాలకు లోనైన ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం చెప్పులు విసురుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏసిపి, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది

## గ్రామం వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ..



**ఇల్లందకుంట , ఫిబ్రవరి 07(మన వార్త ప్రతినిధి);**ఇల్లందకుంట మండలం బూజునూర్ గ్రామం వాటర్ ప్లాంట్ ను శనివారం బూజునూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం (గ్రామ సర్పంచ్),చర్లపల్లి శ్రీనివాస్ పునరుద్ధరణ చేశారు. బూజునూర్ గ్రామంలో గత ఆరు నెలల నుంచి వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉంది ప్రజలు వాటర్ కొరకై సీతంపేట ,పర్లపల్లి గ్రామాలలో ద్విచక్ర వాహనాలపై వెళ్లి వాటర్ తీసుకుని వచ్చేవారు. నూతన పాలకవర్గంచే ప్రజల ఇబ్బందులు పడుతున్నా మొదటి సమస్య వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించడం జరిగింది. సుమారు 1,50,000 లక్షల రూపాయలు పైగా ఖర్చు పేట్టి రిపేర్ చేయించడం జరిగింది. వాటర్ ప్లాంట్ రీఓపెనింగ్ గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా జరిగింది. ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ( ఉప సర్పంచ) సోముడి సురేందర్, చర్లపల్లి దశరథం,గజ్జి కుమార్, తోకల సాయి తేజ, సోమిరెడ్డి రమేష్, గరిగే శ్రీకాంత్ వాస్, పొన్నం తిరుపతి,జంగా అనిల్, మచ్చర్ల కిరణ్, వడల మల్లయ్య, కుమార్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 16 వ వార్డులో ప్రచారం...



**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరావు...**

**ములుగు పిబ్రవరి 7 మనవార్త**ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసిన పైడమళ్ళ భాస్కర్ కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్ట నాగేందర్,ములుగు నియోజకవర్గ నాయకురాలు బడే నాగజ్యోతితో కలిసి ప్రచారం చేశారు. ములుగు మున్సిపాలిటీలో 16 వ వార్డ్ కౌన్సిలర్ పైడమళ్ళ భాస్కర్ కార్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డ్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ గెలుపే లక్షంగా ప్రచారం చేశారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు...



**రామయంపేట ఫిబ్రవరి 7 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీలోని 12 వార్డులలో బిజెపి అభ్యర్థులు పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ బైక్ ర్యాలీలో ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోపి శెట్టి అనంతలక్ష్మి రమణ, ఐదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ పాల్గొనగా, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సునీత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, నవత్ రాజేంద్రప్రసాద్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ర్యాలీ సందర్భంగా బిజెపి జెండాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా బైకులపై సాగుతూ నినాదాలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం మంచి పథకాలను తీసుకురావడం జరిగిందని, బడ్జెట్లో మహిళల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేనని ఆమె తెలిపారు, కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణలో 62 వార్డులలో ప్రచారం చేయడం జరుగుతుందని, రామాయంపేట మున్సిపాలిటీలోని 12 వార్డులో బైక్ ర్యాలీ నిర్వహించి దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి రామాయంపేట మున్సిపాలిటిపై బీజేపీ జెండా ఎగరవేయాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత, పబ్బ సత్యనారాయణ గుప్తా, గోబిశెట్టి రమణ గుప్తా, చంద్రశేఖర్, నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, పంజా విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..




**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హోర్డింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని, మద్యం, డబ్బులు లాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఫీ లతో పాటు పలువురు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న 9వ వార్డు బీజేపీ అభ్యర్థి పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్)..

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 9వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా



ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. పొనగంటి రవీందర్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పి.జె.ఆర్ యొక్క అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పొనగంటి రవీందర్ మాట్లాడుతూ,9వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్గా నిలుస్తాను అని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.

# ప్రజల పక్షాన పోరాడే గీస మంజుల ఆనంద్ ను గెలిపించండి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**నిరంతరం విద్యార్థుల సమస్యలు.. పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం , భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 7వ వార్డు అభివృద్ధి కోసం..ప్రజల పక్షాన పోరాడే స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వార్డులో ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం , పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు.. మరో పక్క ప్రజా సంక్షేమాన్ని , ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలను మారుస్తున్నారని , మత భావజాలం పేరుతో ప్రజల మధ్యన ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజల పైన అనేక రకాలైన భారాలు మోపుతూ , ధరలు పెంచుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మరోపక్క రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాడని విమర్శించారు. ఇండ్లు , ఇండ్ల స్థలాలు , గ్యాస్ సబ్సిడీ , అందరికీ రైతు రుణమాఫీ , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నిరుద్యోగ భృతి , మహిళలకు 2500 రూపాయలు , అన్ని రకాల పెన్షన్ పెంపుదల లాంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పట్టణాలు , కార్పొరేషన్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని పేదలు నివసిస్తున్న బస్తీలలో మౌలిక సమస్యలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయని అన్నారు. మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం , ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని , భువనగిరి మున్సిపల్ 7వ వార్డులో పోటీ చేస్తున్న గీస మంజుల ఆనంద్ పుట్ బాల్ గుర్తుపైన మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వార్డులో మురికి నీళ్ల సమస్య పరిష్కారం కావాలన్నా , ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు రావాలన్నా , భువనగిరి మున్సిపల్ పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు , అండర్ డ్రైనేజీ , విద్యుత్తు , వీధిలైట్లు రావాలన్న , అందరికీ ఇండ్లు , ఇళ్ల స్థలాలు కావాలన్నా , కార్మికులకు సమగ్ర చట్టం కావాలన్నా ప్రజల పక్షాన నిరంతరం పోరాడే అభ్యర్థులను గెలిపించాలని, అందుకు 7వ వార్డులో పోటీ చేస్తున్న గీస మంజుల ఆనంద్ గారిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా ఇంకా ఈ కార్యక్రమంలో దిడ్డికాడి భారత్ కుమార్ , ఇమ్మడి రాహుల్ , పల్లెపాటి ప్రత్యూష , గోర్ర శివశంకర్ , గౌలికర్ సాయి కుమార్ , గువ్వ సాయి కుమార్ , గాదె సుబాష్ , ఉమారాణి , జ్యోతి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలపై ప్రెసీడింగ్ అధికారులకు శిక్షణ..




**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రెసీడింగ్ అధికారులకు రెండోవ సాధారణ ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, మున్సిపల్ వారు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఈ 2వ సాధారణ ఎన్నికలు సజావుగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, టిపిఓ శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుడిగె శ్రీకాంత్ విస్తృత ప్రచారం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బుడిగె శ్రీకాంత్ వార్డులో విస్తృత ప్రచారం చేశారు.అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉండాలని శ్రీకాంత్ కోరారు.అధికారంలో లేని పార్టీలకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని శ్రీకాంత్ అన్నారు.ప్రజా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ప్రతి పంటకు రైతు భరోసా, పంట బోనస్ లాంటి అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పథకాలతో పాటు 9 వ వార్డుకు సంబంధించి, 12 సూత్రాల హామీలను ప్రకటించి శ్రీకాంత్ ముందుకు వెళ్తున్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 07 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, 8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -07 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల మొత్తం ప్రక్రియ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 11 వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్, 13వ తేదీన కౌంటింగ్ చేయనున్న నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆర్డీవోలు, నోడల్, ఎన్నికల విభాగం అధికారులతో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలని సూచించారు. ఈ నెల 10వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది హాజరు పరిశీలన, వాహనాల పార్కింగ్, ఎన్నికల సామగ్రి పంపిణీ ఇతర పనులకు నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి టిఫిన్, భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని, పోలింగ్ కేంద్రం బయట ఒక సీసీ కెమెరా ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు వెళ్ళేందుకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, పీఓ డైరీ ఇతర సామగ్రి సిరిసిల్ల, వేములవాడలో సినారే కళామందిర్లో ఏర్పాటు చేసే రిసెప్షన్ సెంటర్లో అప్పగించాలని వివరించారు. పోలింగ్ కేంద్రం వద్దకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. బ్యాలెట్ పేపర్ బాక్స్ లు స్ట్రాంగ్ రూంలో భద్రపరచాలని, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, లోనికి అధికారులు, సిబ్బంది, గుర్తింపు కార్డు ఉన్న ఏజెంట్లు మినహా ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని, తర్వాత మిగితా ఓట్లు లెక్కించాలని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, గీత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు ప్రవీణ్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నవ్యశ్రీ 6 వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం



**-నవ్యశ్రీ గెలుపుకు కృషి చేయండి మిద్దెల జితేందర్...**

**గజ్వేల్ ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గాడిపల్లి నవ్యశ్రీ తరఫున తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ శనివారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు నేడు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు.ఎఅభ్యర్థి నవ్యశ్రీ మాట్లాడుతూ, వార్డులో మౌలిక సదుపాయాలైన తాగునీరు, డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యల పరిష్కారమే తన ప్రధమ లక్ష్యమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నరసింహచారి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం లేని బీఆర్ఎస్, నిధుల్లేని కాంగ్రెస్-అభివృద్ధి బీజేపీతోనే




**గజ్వేల్ ఫిబ్రవరి 07 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. అధికారం లేని బీఆర్ఎస్, నిధుల్లేని కాంగ్రెస్తో పట్టణాల అభివృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే ఓటు వేయాలని ఈటల పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో లేదని, అలాంటి పార్టీకి ఓటేస్తే తెలంగాణకు ఒరిగేదేమీ ఉండదన్నారు. కాంగ్రెస్ పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే ఒక్క రూపాయి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ఏం చేస్తుందని ప్రశ్నించిన ఈటల, కాంగ్రెస్కు ఓటేస్తే మున్సిపాలిటీలు అభివృద్ధి కేంద్రాలుగా కాకుండా పాలకుల స్వార్థ ప్రయోజనాల కేంద్రాలుగా మారుతాయన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిస్తే ప్రస్తుత ప్రభుత్వ సహకారం ఉండదని, దాని భారం నేరుగా పట్టణ ప్రజలపై పడుతుందని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు అన్నీ కేవలం 15వ, 16వ ఫైనాన్స్ నిధుల కోసమే ప్రభుత్వం నిర్వహిస్తోందని విమర్శించారు. మీడియాను అడ్డుపెట్టుకుని ఆర్భాటం చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు.మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్న ఈటల, తాను మోదీని ఒప్పించి గజ్వేల్కు అమృత్ సిటీ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.మల్లన్నసాగర్, కొండా పోచమ్మ సాగర్ ప్రాజెక్టుల కారణంగా వేలాది రైతులు భూములు కోల్పోయారని, పరిశ్రమల పేరిట ప్రభుత్వం అనేక ఎకరాల భూములను గుంజుకుందని ఆరోపించారు. భూములు తీసుకునే సమయంలో ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదని, ముంపు బాధిత రైతుల పరిస్థితి చేపను నీటిలో నుంచి బయటకు తీసినట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆర్ అండ్ ఆర్ కాలనీలు గత పాలనలో జరిగిన విధ్వంసానికి సజీవ సాక్ష్యాలని, పదేళ్లు గడిచినా బాధితులు బీఆర్ఎస్ వైపు చూడరని స్పష్టం చేశారు. రైతుల భూములు లాక్కున్న టీఆర్ఎస్కు గజ్వేల్లో శిక్ష తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కప్పర్ ప్రసాద్ రావు, గజ్వేల్ ఎన్నికల ఇంచార్జ్ ఆకుల విజయ్, సీనియర్ నాయకులు ఎల్లూర్ రామిరెడ్డి, నలగామ శ్రీనివాస్, సింగం సత్తయ్య, బండారు మహేష్, పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 2 వ వార్డ్ లో గోలి మమత సంతోష్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమతా సంతోష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ గోలి మమత సంతోష్ కు ఓటు వేసి వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు, గోలి మమత సంతోష్ నిరంతరం సమాజ సేవ కోసం పనిచేస్తారని వారు గత దశాబ్ద కాలానికి పైగా గజ్వేల్ లో నిరుపేదలకు అండగా ఉంటూ కరోనా క్లిష్ట సమయంలో ఎంతోమందిని ఆదుకున్నారని నిరుపేద మహిళల పెళ్లికి పుస్తే మెట్టెలు అందజేస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేష సేవలు చేశారని గుర్తు చేశారు, సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న గోలి మమత సంతోష్ కు అండగా ఉండాలని పదవి ఉంటే మరింత సేవ చేసే ఉద్దేశంతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని వారికి అందరూ మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు,అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ 2 వ వార్డ్ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు వార్డ్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జపాన్ 'అనన్' మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్..





**హైదరాబాద్** టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ దేశ సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో రోజురోజుకీ మరింత విస్తరిస్తోంది. పాన్ ఇండియా స్టార్‌గా తనదైన ఇమేజ్‌ను ఏర్పరుచుకున్న ప్రభాస్, ఇప్పుడు జపాన్‌లోనూ తన అభిమాన వర్గాన్ని బలంగా పెంచుకుంటున్నాడు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ చోటు దక్కించుకోవడం భారతీయ సినిమా రంగానికి గర్వకారణంగా మారింది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా కనిపించనున్నాడు. ఈ అరుదైన గౌరవం సాధించిన తొలి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించడం విశేషం.ఇంతకుముందు 'ఆర్ఆర్ఆర్' చిత్ర విజయానంతరం ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి అనన్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే ఒక భారతీయ హీరో సోలోగా ఈ ప్రతిష్టాత్మక మ్యాగజైన్ కవర్‌ను అలంకరించడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. ఇది ఆయనకు అంతర్జాతీయంగా ఉన్న క్రేజ్‌కు మరో స్పష్టమైన నిదర్శనం. ఈ సంచికకు అనే ప్రత్యేక థీమ్‌ను ఎంచుకోగా, అందులో ప్రభాస్‌ను అంటూ అభివర్ణించడం అభిమానులను మరింత గర్వపడేలా చేసింది. ఫోటోషూట్‌లో ప్రభాస్ స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా, రాయల్ ప్రెజెన్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయని జపాన్ మీడియా ప్రశంసిస్తోంది.డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ కోసం ప్రభాస్ టోక్యో వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటి నుంచే జపాన్ మీడియాలో ప్రభాస్‌పై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. 'బాహుబలి' చిత్రాల తర్వాత జపాన్‌లో ప్రభాస్‌కు ఏర్పడిన అభిమాన వర్గం నిరంతరం విస్తరిస్తుండటం ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నారు సినీ విశ్లేషకులు. అక్కడి ప్రేక్షకులు ప్రభాస్‌ను ఒక 'రాయల్ హీరో'గా చూస్తున్నారని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ వార్త వెలుగులోకి రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతూ, ప్రభాస్ గ్లోబల్ స్టార్‌గా ఎదుగుతున్న ప్రయాణానికి ఇది మరో మైలురాయిగా నిలుస్తోంది. టాలీవుడ్ నుంచి అంతర్జాతీయ వేదికల వరకు ప్రభాస్ పేరు మార్మోగుతుండటం భారతీయ సినిమాకు ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపును తీసుకొస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అమెరికాపై భారత ఘన విజయం..




**ముంబై** పొట్టి ప్రపంచకప్‌లో భారత జట్టు అదిరిపోయే ఆరంభం చేసింది. తొలి లీగ్ మ్యాచ్‌లో అమెరికా జట్టును ఎదుర్కొన్న భారత్ బౌలింగ్, బ్యాటింగ్ రెండింట్లోనూ ఆధిపత్యం చాటుతూ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన భారత జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకోగా అమెరికా బ్యాటర్లు భారత పేస్ దళం దెబ్బకు ఆరంభంలోనే కుప్పకూలారు. తొలి మూడు వికెట్లు కేవలం 29 పరుగులకే కోల్పోయిన అమెరికా జట్టు తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లింది. భారత బౌలర్లు లైన్ లెంగ్త్ తప్పకుండా బంతులు వేయడంతో పరుగులు రావడం కష్టమైంది. మిడిల్ ఓవర్లలో అమెరికా బ్యాటర్లు కాస్త సమీకరించే ప్రయత్నం చేసినా భారత బౌలర్ల కట్టుదిట్టమైన నియంత్రణ ముందు నిలవలేకపోయారు. చివరకు నిర్ణీత ఓవర్లలో అమెరికా జట్టు 162 పరుగులు మాత్రమే చేయగలిగింది.అమెరికా తరఫున శుభమ్ 37 పరుగులు, సంజయ్ కృష్ణమూర్తి 37 పరుగులు, మిలింద్ 34 పరుగులు చేసి కొంత పోరాటం చూపించారు. అయితే మిగతా బ్యాటర్లు భారత బౌలర్ల వేగం, స్వింగ్ ముందు తేలిపోయారు. భారత బౌలింగ్‌లో సిరాజ్ 3 వికెట్లతో ప్రత్యర్థి బ్యాటింగ్‌ను చీల్చివేయగా అక్షర్ పటేల్ 2 వికెట్లు, అర్షదీప్ సింగ్ 2 వికెట్లు తీసి జట్టుకు బలమైన ఆధిక్యం అందించారు. మరో బౌలర్ ఒక వికెట్ సాధించి అమెరికా ఇన్నింగ్స్‌ను కట్టడి చేశాడు. ఫీల్డింగ్‌లోనూ భారత ఆటగాళ్లు అప్రమత్తంగా వ్యవహరించి కీలక క్యాచ్‌లు పట్టారు.లక్ష్య ఛేధనలో భారత బ్యాటర్లు ధైర్యంగా ఆడుతూ ఆరంభంలోనే ఆధిక్యం సాధించారు. అవసరమైన రన్‌రేటును కంట్రోల్‌లో ఉంచుతూ వికెట్లు కోల్పోకుండా ముందుకు సాగారు. ప్రత్యర్థి బౌలర్లు మధ్య మధ్యలో ఒత్తిడి తేవాలని ప్రయత్నించినా భారత బ్యాటర్లు నిలకడగా క్రీజులో నిలబడి పరుగులు రాబట్టారు. ఓపెనర్లు శుభారంభం ఇవ్వగా మిడిల్ ఆర్డర్ ఆటగాళు బాధ్యతగా బ్యాటింగ్ చేసి విజయాన్ని సులభతరం చేశారు. చివరికి భారత్ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించి టోర్నీలో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.ఈ విజయంతో భారత జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యల నడుమ తొలి మ్యాచ్‌లోనే సమష్టి ప్రదర్శన చూపడం అభిమానులకు ఊరటనిచ్చింది. ముందున్న మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే టైటిల్ వేటలో భారత్ ప్రధాన పోటీదారుగా నిలుస్తుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# పవన్ కళ్యాణ్ సినిమాలో ఫౌజీ భామ ఇమాన్వి..?



**హైదరాబాద్** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రంపై అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పవన్ కళ్యాణ్ సినిమాలు అంటే మాస్ ఎలిమెంట్స్‌తో పాటు దేశభక్తి, పవర్‌ఫుల్ పాత్రలు ఉంటాయన్న అంచనా ఉంటుంది. ఈ నేపథ్యంలో సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ కొత్త చిత్రం మరింత భారీ స్థాయిలో ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఉగాది నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లు, పవన్ కళ్యాణ్ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉండబోతుందని టాక్ నడుస్తోంది.ఈ సినిమా హీరోయిన్ ఎంపికపై తాజాగా సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. 'ఫౌజీ' అనే సిరీస్‌తో పాపులారిటీ సంపాదించిన యంగ్ బ్యూటీ ఇమాన్వి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుందన్న ప్రచారం తెరపైకి వచ్చింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఇమాన్వి తక్కువ కాలంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆమె డిఫరెంట్ లుక్, కాన్ఫిడెంట్ ప్రెజెన్స్ యువతలో క్రేజ్ తెచ్చిపెట్టింది. ఇప్పటికే బాలీవుడ్, సౌత్ ఇండస్ట్రీలో కొన్ని పెద్ద ప్రాజెక్ట్స్‌కు ఆమె పేరు పరిశీలనలో ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాలో ఆమె పేరు వినిపించడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.పవన్ కళ్యాణ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని అభిమానులు భావిస్తారు. గతంలో కూడా పవన్ సరసన నటించిన హీరోయిన్లు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఇమాన్వి ఎంపిక నిజమైతే ఆమె కెరీర్‌కు ఇది పెద్ద టర్నింగ్ పాయింట్ అవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సురేందర్ రెడ్డి స్టైల్‌లో ఉండే పవర్‌ఫుల్ కథనంలో హీరోయిన్ పాత్ర కూడా బలంగా ఉండే అవకాశం ఉందని టాక్. ఫౌజీ నేపథ్యంతో ఉన్న కథలో ఇమాన్వి పాత్రకు కీలక ప్రాధాన్యం ఉంటుందని సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఊహాగానాలు చేస్తున్నారు.అయితే ఇప్పటివరకు ఈ విషయంలో చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. హీరోయిన్ ఎంపికపై అనేక పేర్లు వినిపిస్తున్నా, చివరకు ఎవరు ఫైనల్ అవుతారన్నది ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నట్లు సమాచారం. షూటింగ్ ప్రారంభానికి ముందే హీరోయిన్, ఇతర కీలక నటీనటుల వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు పవన్ కళ్యాణ్ ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమా 26న విడుదలకు సిద్ధంగా ఉంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదల తర్వాత పవన్ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్‌లో జాయిన్ అవుతారని సమాచారం. వరుసగా భారీ సినిమాలు చేస్తూ అభిమానులను ఉత్సాహంలో ఉంచుతున్న పవన్ కళ్యాణ్, సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో వచ్చే చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మొత్తానికి పవన్ కళ్యాణ్ సినిమాలో ఫౌజీ భామ ఇమాన్వి నటిస్తుందన్న వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రచారానికి చిత్రబృందం నుంచి అధికారిక ముద్ర పడితే, ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అభిమానులు మాత్రం ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అఫ్గాన్ మహిళా క్రికెటర్లకు అండగా రషీద్ ఖాన్..





**ముంబై** పురుషుల టీ20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌కు ముందు అఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో సంచలనం రేపాయి. ప్రభుత్వ ఆంక్షల కారణంగా విదేశాల్లో శరణార్థులుగా జీవిస్తున్న అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు తాను పూర్తిగా మద్దతిస్తున్నానని రషీద్ ఖాన్ బహిరంగంగా ప్రకటించాడు. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందించిన ఆయన.. మహిళా క్రికెటర్లు మళ్లీ మైదానంలోకి రావాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశాడు.గత ఐదేళ్లుగా అఫ్గనిస్థాన్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల కారణంగా మహిళలపై తీవ్రమైన ఆంక్షలు అమలవుతున్నాయి. చదువు, ఉపాధి, క్రీడలపై పరిమితులు విధించడంతో అనేక మంది మహిళా క్రికెటర్లు దేశం విడిచి విదేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు. కొందరు తమ క్రికెట్ కలలను పక్కన పెట్టి జీవనోపాధి కోసం పోరాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మహిళా క్రికెటర్లకు మద్దతు తెలపాలని ఇటీవల ఫిరూజా అమిరి వంటి ఆటగాళ్లు అఫ్గనిస్థాన్ పురుష క్రికెటర్లను కోరారు. ఈ నేపథ్యంతోనే రషీద్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అఫ్గనిస్థాన్ మహిళల జట్టు కచ్చితంగా ఆడాలని, వారికి అంతర్జాతీయ గుర్తింపు రావాలని రషీద్ ఖాన్ స్పష్టంగా పేర్కొన్నాడు. అఫ్గనిస్థాన్ పూర్తి సభ్యత్వం కలిగిన దేశం కాబట్టి మహిళా జట్టుకూ ఆ హక్కు దక్కాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఏ వేదికపై అయినా అఫ్గనిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు కనిపిస్తే అది దేశానికి గర్వకారణమేనని పేర్కొన్నాడు. అయితే ఈ అంశంపై తుది నిర్ణయం అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు, అంతర్జాతీయ క్రికెట్ మండలి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పాడు. ఆటగాళ్లుగా తమ చేతుల్లో ఉన్నది పరిమితమేనని, అధికార వర్గాలు ముందడుగు వేస్తేనే పరిస్థితుల్లో మార్పు సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డాడు.ఇదిలా ఉండగా.. శరణార్థులుగా విదేశాల్లో నివసిస్తున్న అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు ఐసీసీ ఇప్పటికే కొన్ని కీలక చర్యలు చేపట్టింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించిన వన్డే ప్రపంచకప్ సందర్భంగా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించింది. అలాగే బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సహకారంతో మహిళా క్రికెటర్లకు శిక్షణ శిబిరాలు, దేశవాళీ స్థాయి మ్యాచ్‌ల్లో పాల్గొనే అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రయత్నాలు భవిష్యత్‌లో అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు మళ్లీ అంతర్జాతీయ వేదిక దక్కేందుకు మార్గం సుగమం చేస్తాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తాం...




**గజ్వేల్ ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** మల్లన్న సాగర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గౌరపు స్వామి, షరీన్ బేగం, నర్సింహారెడ్డిలకు మద్దతుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డిలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడనుశీడగా, సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలన కొనసాగిస్తూ, పేదల అభ్యున్నతి లక్ష్యంగా వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సన్న బియ్యం అందజేత, రేషన్ కార్డుల పంపిణీ వంటి ప్రతిష్టాత్మక పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. గజ్వేల్ మున్సిపల్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి నుండి అభివృద్ధి పనులు, అధిక నిధులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా గ్రామస్తులు




**చందుర్తి, ఫిబ్రవరి 07, మన వార్త.**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నాగుల మహేష్ (30) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆకస్మికంగా శనివారం కరీంనగర్ సివిల్ ఆసుపత్రి లో మృతి చెందాడు.నిరుపేద కుటుంబం కావడంతో,గ్రామస్తులు అంత్యక్రియల కోసం మృతుడి కుటుంబానికి 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మహేష్ కుటుంబం తీవ్రమైన పేదరికంలో జీవిస్తోందని, జీవనోపాధి కోసం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నదని, మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారని తెలిపారు. కిష్టంపేట గ్రామ సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపారు.అన్ని విధాలుగా మహేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.మై చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ (మధు మహేష్)ఆధ్వర్యంలో 10,000 రూపాయలు “99“ వేములవాడ ట్రస్ట్ (జంగిటి బాబు ) ఆధ్వర్యంలో 10,000 రూపాయలు, 25 కిలోల బియ్యం మహేష్ కుటుంబానికి అందజేశామన్నారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కిష్టంపేట గ్రామస్తులకు పేరుపేరునా,మరియు మై చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ, 99 ట్రస్ట్ వేములవాడ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా 5.లక్షల చెక్కు పంపిణీ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 7**సిరికొండ మండల్ దుప్య తండా గ్రామానికి మాలవత్ నీలా భర్త కరెంట్ షాక్ తో 10.నెలల క్రితం మరణించదంతో ఆ కుటుంబానికి ఏమ్మెల్యే గారి సహకారంతో 5. లక్షల చెక్కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాలవత్ నీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో AD శ్రీనివాస్ మరియు AE చంద్రశేఖర్,ఉమ్మడి నరేష్,దుప్యా తాండ సర్పంచ్ మాలవత్ చందర్ నాయక్, పాల్గొన్నారు.

# కెనాల్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**బెజ్జంకి,ఫిబ్రవరి 7(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామ శివారు నుండి గౌరవెల్లి వెళ్ళు కెనాల్ లో ఒక గుర్తు తెలియని సుమారు 40 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి నీటిలో పడి చనిపోయినాడు. అటుగా వెళుతున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి,ఇట్టి వ్యక్తి గత రెండు రోజుల నుండి గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల హెచ్పి పెట్రోల్ పంపు ముందు అటు ఇటు తిరిగినట్లు పెట్రోల్ పంపు లో గల సీసీ కెమెరాల ద్వారా తెలిసింది. పెట్రోల్ పంపు వద్ద అటు ఇటు తిరిగినప్పుడు పెట్రోల్ పంపు సిబ్బంది గమనించినట్లు సమాచారం.ఈ వ్యక్తి నలుపు తెలుపు డబ్బాలు కలిగిన ఫుల్ షర్టు నల్లని పాయింట్ ధరించి ఉండి బట్టతలగా ఉండి తనకు వెనుక భాగంలో కొన్ని వెంట్రుకలు కలవు చెవులు పెద్దగా గలవు కోల ముఖం కలదు. ఇట్టి వ్యక్తి యొక్క మృతదేహాన్ని గుర్తింపు కొరకు ప్రభుత్వ ఆసుపత్రి కరీంనగర్ లోని మార్చురీకి తరలించారు.కావున ఇతన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే సిద్దిపేట రూరల్ సిఐ 8712667320, బెజ్జంకి ఎస్సై 8712667324,బెజ్జంకి పోలీస్ స్టేషన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# ప్రజలే ధైర్యం అభివృద్దే లక్ష్యం..

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**మున్సిపాలిటీ పరిధి మోత్కులగూడెం 9వ వార్డులో బీ ఆర్ ఎస్ అభ్యర్థి పోనగంటి రాము అభివృద్దే లక్ష్యంగా గెలుపు బాటలో దూసుకు పోతున్నారు.ప్రచారంలో



భాగంగా వార్డులో గడపగడపకు ప్రచారం చేశారు.గతంలో పనిచేసిన అనుభవం తో అభివృద్ధి తోపాటు మీసేవ చేయడానికి ప్రజలే నా బలం,బలగం అభివృద్ధి సేవా నా లక్ష్యం అని చెప్పారు.వార్డు అభివృద్ధికి పాటు పడుతూ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు కారు గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం..

**- ప్రణవ్ నాయకత్వంలో హుజూరాబాద్ అభివృద్ధికి నిధులు ఇస్తాం...**
**- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి...- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి...**
**- సెంటిమెంట్ కు ఒకసారి మోసపోయారు,మరొక్కసారి మోసపోకండి గోసపడకండి...**
**- సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టమైన వ్యక్తి ప్రణవ్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి పట్టం కట్టాలని జమ్మికుంట మున్సిపల్ ప్రజలను కోరారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం



ప్రభాకర్.శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బిఎన్ రెడ్డి,జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణంలో డాల్ఫిన్ హోటల్ వద్ద చాయ్ తాగుతూ అందరినీ పలకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని అభ్యర్థులు బాగా కష్టపడి పనిచేయాలని,ఇంటి,ఇంటికి వెళ్లి ఓటర్లను కలవాలని సూచించారు.గతంలో ఈ ప్రాంతంలో ఎంపీగా పని చేసిన నాకు ఈ ప్రాంతంతో అనుభవం ఉందని,మరల ఈ ప్రాంతానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని పొన్నం తెలిపారు.హుజూరాబాద్ లో ప్రణవ్ నాయకత్వంలో నిధులు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ నుండి పోటీ చేసే అభ్యర్థులు,వార్డు ఇంచార్జీలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 27 వ వార్డులో శీలం శ్రీను ప్రకారం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 07** మున్సిపాలిటీ పరిధిలోని 27 వ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి శీలం శ్రీనివాసు వార్డులో గడపగడపకు ప్రచారం చేస్తూ గెలుపు దిశగా దూసుకుపోతున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణంలోని 27వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి తోపాటు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో వార్డు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపు రేసులో దూసుకుపోతున్న 25 వ వార్డు అభ్యర్థి వాసవి



**- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి...**
**- ఇంటింటికీ విస్తృత ప్రచారం...**
**-కాంగ్రెసు పార్టీ అభ్యర్థి రావికంటి వాసవి-రాజు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ పరిధిలోని 25 వ వార్డులో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి రావికంటి వాసవి-రాజు గెలుపు రేసులో దుసుపోతున్నారు.వార్డు లో మద్దతు దారులతో ఇంటింటికీ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజా పాలన దిశగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధి సంక్షేమానికి ఓటేసినట్టే అని తెలిపారు. ప్రజలు అవకాశం ఇస్తే వార్డును ఆదర్శవంతవార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# బీ ఆర్ ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి..

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**బీఆర్ఎస్ కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన పాలన అని, హుజురాబాద్ నియోజకవర్గంలో కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. శనివారం హుజరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు.హుజురాబాద్ ప్రాంత ప్రజలు స్వయంగా చూసినట్లుగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి



ప్రాజెక్టులు, తాగునీటి సరఫరా, రహదారులు, మున్సిపల్ మౌలిక వసతులు, పేదల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు.రైతుబంధు, రైతు బీమా, కంటి వెలుగు, కెసిఆర్ కిట్టు, వృద్ధులు,వితంతువులు,వికలాంగులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు భరోసాగా నిలిచాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో తీవ్ర గందరగోళం నెలకొందని, రైతులకు పూర్తి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.సంక్షేమ పథకాలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు.ప్రజలు కోరుకున్న అభివృద్ధి కాకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలకు బీఆర్ఎస్ పాలనలోనే శాశ్వత పరిష్కారాలు జరిగాయని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చామని పాడి కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేది, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేస్తూ,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, కేసీఆర్ నాయకత్వంపై మరోసారి విశ్వాసం ప్రకటించాలని జమ్మికుంట ప్రజలకు పాడి కౌశిక్ రెడ్డి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.